కోనరావుపేట: ధర్మారంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

రుద్రంగి: బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో దీక్షితులు, ఉపాధ్యాయులు

ముస్తాబాద్: పోతుగల్ చిన్నారులను పాఠశాలలో చేర్పించు కుంటున్న ఉపాధ్యాయులు

సర్కారు బడిలోనే చేర్పించండి

- కొనసాగుతున్న 'బడిబాట'
- ఊరూరా ఉపాధ్యాయుల అవగాహనా ర్యాలీలు

చందుర్తి: విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కోనరావుపేట, జూన్ 10: సర్కారు బడిలోనే చిన్నారులను చేర్పించాలని ఎంఈవో దూస రఘుపతి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. రాజన్నగొల్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు సర్కారు బడిపై అవగాహన కల్పించారు. అలాగే ధర్మారం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు మురళీనాయక్ ఉపాధ్యాయులతో కలిసి బడిబాట నిర్వహించారు. ఇక్కడ పోట్లపల్లి గోపాల్‌రావు, తదితరులు ఉన్నారు.

రుద్రంగి, జూన్ 10: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో శ్రీనివాస్ దీక్షితులు ఇంటింటికీ వెళ్లారు. సర్కారు బడుల్లోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం కే సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ముస్తాబాద్, జూన్ 10: ప్రభుత్వ బడులపై నమ్మకం ఉంచి మీ పిల్లలను మన ఊరులోని పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటాంటా ప్రచారం చేశారు. సర్కారు బడిలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం రాధాకిషన్‌రావు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, జూన్ 10: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బడి బాట కార్యక్రమం కొనసాగుతున్నది. సర్కారు బడుల్లో అందుతున్న వసరులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

చందుర్తి, జూన్ 10: మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో శ్రీనివాస దీక్షితులు సోమవారం బడిబాట నిర్వహించారు. విద్యార్థులు సర్కారు బడిలో చేరేలా గ్రామస్తుల సహకారం ఎంతగానో అవసరమని తెలిపారు. ఇక్కడ కాంప్లెక్స్ హెచ్ఎం బొగ్గారపు శంకర్, హెచ్ఎం కడారి నరేశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

వేములవాడ రూరల్, జూన్ 10: వేములవాడ, వేములవాడ రూరల్ మండలంతో పాటు పట్టణంలోని నాంపెల్లిలో బడిబాట నిర్వహించారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులు వివరించారు. అలాగే వేములవాడ పట్టణంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగ విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయుడు విఠల్, ఐఈఆర్‌టీ జయలక్ష్మి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

పెండింగ్ అర్జీలు పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్, జూన్ 10: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని అభినందించారు. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతి దరఖాస్తు దారుడికి జవాబుదారితనంతో పనిచేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ దరఖాస్తులు, పెన్షన్ల మంజూరు కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54, ఉపాధి కల్పన కోసం 11, మొత్తం 121 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.

పరిసరాల శుభ్రతపై శ్రద్ధ వహించాలి

వానకాలం నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ప్రైడే డ్రైడే నిర్వహించాలని, నీటి నిల్వలను తొలగించి శుభ్రం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

- రాష్ట్ర మంత్రి సీతక్క
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షా సమావేశం

కలెక్టరేట్ నుంచి వీసీకి హాజరైన అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

కలెక్టరేట్, జూన్ 10: వానకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర మంత్రి డీ సీతక్క అధికారులను ఆదేశించారు. వానకాలంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, డీఆర్డీవో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వానకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను తరచూ శుభ్రం చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలన్నారు. వానకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ, వానకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు. దోమల నివారణకు ఫాగింగ్, తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధుల ప్రబలకుండా వైద్యశాఖ అధికారులతో కలిసి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. విషజ్వరాలు, డెంగీ ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీసీఈవో ఉమారాణి, మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్, డీపీవో వీరబుచ్చయ్య, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, గ్రిడ్ ఈఈ విజయ్‌కుమార్, అదనపు డీఆర్డీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'గ్రీవెన్స్ డే'తో సత్వర న్యాయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- అర్జీదారుల నుంచి 15ఫిర్యాదుల స్వీకరణ

హోంగార్డ్ దేవరాజ్‌ను సన్మానిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జూన్ 10: బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10నుంచి సాయంత్రం 3గంటల వరకు ఎస్పీ స్వయంగా, బాధితుల నుంచి 15ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్‌చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, భూ, ఆస్తి తగాదాల విషయాల్లో నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ సమర్థవంతంగా సేవలందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన వైఖరి అవలంభించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గ్రీవెన్ డే ద్వారా సమస్యలను నేరుగా పోలీస్ అధికారులకు దృష్టికి తీసుకువస్తే, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

విధినిర్వహణలో అకింతభావంతో పని చేస్తేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన హోంగార్డ్ దేవరాజును సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవి విరమణ వృత్తికే గానీ.. వ్యక్తిత్వానికి కాదన్నారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా దేవరాజు అందించిన సేవలు మరువలేనివన్నారు. భవిత్యత్‌లో ఎలాంటి ఆపదొచ్చినా.. తనను సంప్రదించాలని సూచించారు. వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.10వేలు అందించారు. ఇక్కడ ఆర్ఐ రమేశ్, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్, పౌర్ణమి ఉన్నారు.

జాతీయ పురస్కారాలకు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, జూన్ 10: మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహరావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జాతీయ పురస్కారాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ జాతీయ చైర్మన్ బ్రహ్మజీ పాలోజు రాజ్‌కుమార్, విశ్వబ్రాహ్మణ వేద పురోహిత పాఠశాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ, వేములవాడ రాజశేఖర్‌శాస్త్రి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, విశ్వబ్రాహ్మణ వేద పురోహిత పాఠశాల సంయుక్తంగా నిర్వహించే పురస్కారాల కోసం వివిధ రంగాల్లో పని చేస్తున్నవారు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 30న కరీంనగర్‌లో పురస్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం నంబర్లలో (9100174351, 98665 71193) సంప్రదించాలని కోరారు.

పాలిస్టర్ అసోసియేషన్ నామినేషన్లు

సిరిసిల్ల టౌన్, జూన్ 10: సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలలో భాగంగా సోమవారం స్థానిక సంఘం భవనంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధ్యక్ష స్థానానికి మోర రాజు, దూస సత్తయ్య, బూట్ల నవీన్‌కుమార్, ఆడెపు భాస్కర్, గోవిందు రవి, ఉపాధ్యక్ష స్థానానికి దూడం రమేశ్, దూస అశోక్, మండల బాలరాజుతోపాటు ప్రధాన కార్యదర్శి స్థానానికి ఐదు, కోశాధికారి స్థానానికి మూడు, సహాయ కార్యదర్శి కోసం రెండు నామినేషన్లు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 11న నామినేషన్ల ఉపసంహరణ, 12న గుర్తుల కేటాయింపు, 14న ఎన్నికల నిర్వహణ అనంతరం ఫలితాల ప్రకటింపు ఉంటుందని తెలిపారు.

డీడీ డబ్బులు తిరిగివ్వండి

గంభీరావుపేట, జూన్ 10: గొర్రెల పంపిణీలో భాగంగా రెండో విడుత కోసం డీడీ చెల్లించామని, ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపి వేయడంతో తిరిగి తమకు డబ్బులు ఇవ్వాలని యాదువులు డిమాండ్ చేశారు. ఈ మేరకు లింగన్నపేటలో 60మంది యాదవులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. త్వరలో బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతాయని కలెక్టర్ హామీఇచ్చారని వారు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, జూన్10: ఈ నెల 13న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కళ్యాణలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో మేళా నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

తేనెటీగల దాడి

చందుర్తి, జూన్ 10: మండల కేంద్రంలోని కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిలో పెట్రోల్ బంక్ సమీపంలో గల రావిచెట్టుపై గల తేనెటీగలు రెండు రోజులు నుంచి లేచి రహదారిపై వెళ్తున్న వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. దీంతో కొందరు వాహనదారులు గాయపడగా, మరికొందరు స్పృహతప్పి కింద పడిపోయారు. తేనెటీగల బారి నుంచి తమను కాపాడాలని పలువురు గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు.

బావిలో పడి యువకుడి మృతి

సైదాపూర్, జూన్10: ఘనపూర్‌తండాకు చెందిన బానోతు ఆంజనేయులు (18) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. ఎస్ఐ ఆరోగ్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఆంజనేయులు ఆదివారం రాత్రి ఇంటినుంచి బహిర్భూమికని వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికారు. సోమవారం గ్రామ శివారులోని బావి వద్ద చెప్పులు సెల్‌ఫోన్ కనిపించగా, నీటిలో గాలించగా మృతదేహం కనిపించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ చాప మనోహర్, S/o. నారాయణ, B.C. కాలనీ, బొప్పాపురం, యెల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం, దీని యొక్క విస్తీర్ణం 234 చ॥గ॥, సర్వే నెం. 397/b, గొల్లపల్లి గ్రామం, యెల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది: 10-06-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జిల్లెల్లలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, జూన్ 10: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2010-11 పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం ఉత్సాహంగా గడిపారు. తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి

మాట్లాడుతున్న భూపాల్

వేములవాడ, జూన్ 10: రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి నేటి తరం నడుం బిగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ పిలుపునిచ్చారు. వేములవాడ మహా లింగేశ్వరగార్డెన్‌లో సీపీఎం మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారంతో ముగియగా, జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు అనంతరం సీపీఎం కార్యక్రమంపై భూపాల్, పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంపై పెద్దపెల్లి జిల్లా నాయకుడు ఏ ముత్యంరావు శిక్షణ తరగతులు బోధించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉండి దేశ ప్రజలకు ఇసుమంత మేలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ అనేకమంది జర్నలిస్టులు, మేధావులను పొట్టనపెట్టుకున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జవ్వాజి విమల, గన్నేరం నర్సయ్య, ఎర్రవెల్లి నాగరాజు, కోడం రమణ, గురిజాల శ్రీధర్, సూరం పద్మ, మల్లారపు ప్రశాంత్, గుర్రం అశోక్, తదితరులు ఉన్నారు.

కేక్ కోసి.. బుక్స్ పంపిణీ చేసి..

ఇల్లంతకుంట, జూన్ 10: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి.. విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అన్నదానం చేశారు. వేడుకల్లో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, తదితరులు ఉన్నారు.

మండల పరిషత్ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు

సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తాం

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్ రూరల్, జూన్ 10: దేశంలోనే పేరొందిన గట్టుదుద్దెనపల్లి విశాల సహకార సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందించడంతోపాటు ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార సంఘం ప్రధాన కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్, గోదాంల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు అనభేరి రాధాకిషన్‌రావుతో కలిసి ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంఘం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మండలంలో మోడల్ ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేసి, రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేలా డ్రైయర్స్ మెషిన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సీఎంతో పాటు వ్యవసాయ మంత్రితో మాట్లాడి ఆధునిక టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి 400 సీట్లు రావని తాము ఎప్పుడో చెప్పామన్నారు. మోదీ ప్రజల్ని మభ్యపెట్టారని, సోషల్ మీడియా బీజేపీకి అనుకూలంగా ఉండడంతోనే ఆ మాత్రం సీట్లు సాధించిందని ఎద్దేవా చేశారు. నేషనల్ హైవే నిర్మాణంలో కోల్పోతున్న సొసైటీ భూమికి వ్యవసాయ భూమిగా ధర నిర్ణయించారని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కమర్షల్‌గా మార్పించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడితో పాటు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

గాంధీ చౌక్, జూన్ 10: బాలికపై లైంగికదాడికి ప్రయత్నించిన ఒకరికి మూడేండ్ల జైలుశిక్ష విధిస్తూ సిరిసిల్ల జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. 26జూన్ 2023న సిరిసిల్లకు చెందిన బాలిక(10) ఇంటి దగ్గరలో ఉన్న దుకాణానికి ఒంటరిగా వెళ్లి వస్తుండగా, రాజీవ్‌నగర్‌కు చెందిన కొండ రాహుల్ వెంబడించారు. బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడికి యత్నించాడు. బాలిక అక్కడి నుండి తప్పించుకుని, జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, ప్రాసిక్యూషన్ తరపున పీపీ పెంటం శ్రీనివాస్ వాదించారు. కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు నరేందర్, మహేందర్ 13మంది సాక్ష్యులను ప్రవేశపెట్టారు. పూర్వపరాలను పరిశీలించిన జడ్జి నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలుశిక్ష విధించారు.

వాహనాల తనిఖీ

బోయినపల్లి, జూన్ 10: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. మండల కేంద్రం నుంచి గంగాధర, వేములవాడ, కొదురుపాక వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పృథ్వీధర్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

రాజన్న భక్తులకు పాలు

వేములవాడ టౌన్, జూన్ 10: సోమవారం సందర్భంగా వేములవాడ రాజన్న సన్నిధికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా వేములవాడకు చెందిన వ్యాపారవేత్త కటుకం కిషన్ కుమారుడు నాగరాజు క్యూలో ఉన్న భక్తులకు పాలు పంపిణీ చేశారు. కోడెల లైన్లలో ఉన్న భక్తులకు సుమారు వంద లీటర్ల వేడి పాలు అందించినట్లు ఆయన తెలిపారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

సిరిసిల్ల రూరల్, జూన్ 10: కారు పైభాగం నుంచి పడిపోయిన బ్యాగ్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి తంగళ్లపల్లి పోలీసులు అందించారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్లలోని సిద్ధులవాడకు చెందిన బల్యాల శ్రీనివాస్ ఈ నెల 8న హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు కారులో వస్తుండగా, నేరెళ్ల ప్రాంతంలో కారు పైభాగంలో కట్టి ఉంచిన బ్యాగు కిందపడిపోగా, తంగళ్లపల్లి బ్లూకోల్ట్స్ సిబ్బంది ఠాణాకు తరలించారు. బ్యాగు ఫొటోతో ఎస్ఐ సుధాకర్ సోషల్ పోస్ట్ చేయగా, బల్యాల శ్రీనివాస్ తంగళ్లపల్లి ఠాణాకు చేరుకున్నాడు. బ్యాగ్ తనదేనని ఆధారాలు చూపెట్టడంతో ఎస్ఐ అతడికి బ్యాగ్ అందించారు.

శ్రీనివాస్‌కు బ్యాగ్‌ను అప్పగిస్తున్న పోలీసులు

జ్యువెల్లరీ షాప్‌లో మంటలు

రుద్రంగి, జూన్ 10: మండల కేంద్రంలోని జ్యువెల్లరీ షాప్‌లో ప్రమాదవశాత్తు సోమవారం సిలెండర్ బుడ్డి నుంచి మంటలు చెలరేగాయి. స్థానికులు, ఎస్ఐ అశోక్, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. షాప్‌లో సిలెండర్ బుడ్డి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఎస్ఐ అశోక్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, జూన్ 10: మంగళ్లపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ ఔరం శరత్ తల్లి రాజవ్వ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచులు వెలిశాల సంతోష్, ఉప్పుల శ్రీనివాస్, నాయకులు రాఘవరెడ్డి, రాము,మధు, దినకర్, రాజు, తదితరులు ఉన్నారు.

రుద్రంగిలో ఘనంగా అరె

పెద్దపులి వేషధారణలో అరె నిర్వహిస్తున్న సంఘం సభ్యులు

రుద్రంగి, జూన్ 10: మండల కేంద్రంలోని పడమటివాడ ముదిరాజ్ సంఘం సభ్యులు సోమవారం ఘనంగా అరె నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఈ నెల 13న పెద్దమ్మ జాతర నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పెద్దపులి వేషధారణలో డప్పుచప్పుళ్లతో గ్రామంలో మూడు రోజుల పాటు ఇంటింటికి వెళ్లి